విషయము నెం. 527 :

రి.క.నెం.673/82-సి2,

విషయము :- సిబ్బంది - నగరాభివృద్ధి సంస్థ - విశాఖపట్నం - 5 గురు జూనియర్ అసిస్టెంట్ల నియామకము - విద్యార్హతలు సడలింపు - గూర్చి.

---

ప్రభుత్వము వారు తే/17-6-78 దీ నుండి విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థను పూర్వము యున్న టౌన్ ప్లానింగు ట్రస్టు స్థానమునందు స్థాపించి యున్నారు. నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం స్థాపించిన తరువాత సంస్థ నందు పనిచేయుచున్న యావన్మంది సిబ్బందికి అనుగుణముగ సర్వీసు నిబంధనలు తయారుచేయబడినవి. అందు జూనియర్ అసిస్టెంట్ల నియామకమునకుగాను, ప్రభుత్వ ఉద్యోగుల కనుగుణముగా ''యస్.యస్.సి. లేదా మెట్రిక్యులేషను తత్సమాన స్థాయిగల చదువును'' అర్హతగా ప్రతిపాదించియున్నారు. నగరాభివృద్ధి సంస్థ ఉద్యోగులసర్వీసు నిబంధనలను పై తెల్పిన విధముగ సంస్థయొక్క తీర్మానము నెంబరు 102, తే/17-11-80 దీ నందు ఆమోదించబడియున్నది.

ఈ పై చెప్పబడిన సర్వీసు రూల్సును నగరాభివృద్ధి సంస్థ చట్టం 1975 శాసనము 59(1) ప్రకారము ప్రభుత్వము వారియొక్క ఆమోదము కొరకై 1980వ సంవత్సరము నవంబరు నెలలో పంపించబడినవి. పై నిబంధనలు నగరాభివృద్ధి సంస్థ ఆమోదము పొందియుండుటచేత ప్రభుత్వము వారి వద్ద నుండి ఆమోదము వచ్చులోపున కొంత మందిని సంస్థనందు జూనియర్ అసిస్టెంట్లుగా పై అర్హతల ప్రకారము నియామకము చేయుట జరిగినది. ఈ క్రింది తెల్పిన పట్టభద్రులుకాని వ్యక్తులకు కూడ పై అర్హతల కనుగుణముగ జూనియర్ అసిస్టెంట్లుగా నియామకము సంస్థచేసియున్నది.

| క్రమ సంఖ్య | ఉద్యోగి పేరు | నియామకము చేసిన తేదీ. |
|---|---|---|
| 1. | శ్రీమతి పి.సుభద్రా దేవి | 10-06-81 |
| 2. | శ్రీ వై.చిన్నం నాయుడు. | 12-06-81 |
| 3. | శ్రీ ఎం.భాస్కర రావు. | 11-06-81 |
| 4. | కుమారి యస్.సత్యభామ. | 03-10-81 |
| 5. | శ్రీమతి కె.రాజకుమారి. | 01-10-81 |

ఉ-ఉ

ప్రభుత్వము వారు వారియొక్క ఉత్తర్వు నెం.560, ఎం.ఏ.తే/29-06-82దీ నందు నగరాభివృద్ధి సంస్థ యొక్క సర్వీసు నిబంధనలను ప్రభుత్వ ఆమోదము తెల్పుతూ, జూనియర్ అసిస్టెంట్ల నియామకమునకుగాను, యూనివర్సిటీ నుండి పట్టభద్రులై యుండవలయునని ఆదేశించి యున్నారు. మరియు ఈ నిబంధనలు తే/17-06-78 దీ నుండి

దయచేసి త్రిప్పిచూడుడు... 2/-

అసలులోకి వచ్చినట్లు నిర్ధారించియున్నారు. పై చెప్పిన కారణముల వలన పైన చెప్పబడిన 5గురు జూనియర్ అసిస్టెంట్లు కుటుంబ సభ్యులు కాకపోవుటవలన జూనియర్ అసిస్టెంట్లుగా అనర్హులు. కావున వారియొక్క విషయమై ప్రత్యేకం వారికి విద్యార్హతల సడలింపు కొరకు ఈ ఆఫీసు లేఖ నెం.673/82-ఎ1, తే/18-11-82 దీన సిఫారసు చేయు, వ్రాయడమైనది.

ప్రభుత్వమువారు వారియొక్క లేఖ నెం.3917/బి2-82-4, ఎం.ఏ., తే/02-03-85 దీ నందు నగరాభివృద్ధి సంస్థ యందలి జూనియర్ అసిస్టెంట్ల విద్యార్హత సడలింపు చేయుటకు సర్వీసు నిబంధన నెం.5 మరియు {16 {1} ప్రకారము నగరాభివృద్ధి సంస్థకి అధికారము కలిగియున్నదనియు మరియు దాని ప్రకారము తగు చర్య తీసుకొనవలసినదిగా సలహా యిచ్చియున్నారు.

నగరాభివృద్ధి సంస్థ యొక్క సర్వీసు నిబంధనల మేర రెగ్యులేషన్ నెం.5{సి} {1} మరియు 16-XIV {1}ను ఈ క్రింది విధముగ చదువవలయును :

Regulation No.5(C) (1) : Powers to Appoint :

i) The Authority competent to make appointment to a post specified in column (1) of the table below shall be as noted in column (2) against the corresponding entry there of and the authority competent to relax regulation shall be as noted in the corresponding entry in column (3) thereof.

| Category of posts | Appointing Authority | Authority Competent to relax the age limit qualifications. |
|---|---|---|
| All posts in categories I,II & II. | Vice-Chairman | Authority. |
| All posts in category-IV. | Vicsecretary. | Vice-Chairman. |

Regulation No.16 - XIV (1) : Over Riding powers of the Authority.

i) Nothing contained in these rules shall be construed to limit or abridge the powers of

contd...3/-

the Authority to relax the rules, provided that where any provision contained in these rules is applicable to the case of any persons, the case shall not be dealt in any manner, less favourable to the said person than in accordance with the regulations.

నగరాభివృద్ధి సంస్థ ఉద్యోగుల సర్వీసు నిబంధనల ప్రకారము జూనియర్ అసిస్టెంట్లు పోస్టు కేటగిరి-3 నకు చెందియున్నది. సర్వీసు రూలు నెం.5(సి) (1) ప్రకారము సంస్థ జూనియర్ అసిస్టెంట్ల విద్యార్హతల సడలింపునకు అధికారము కలిగియున్నది.

పైన తెలిపిన కారణముల వలన, పై షరతు సలహా ప్రకారము పై చెప్పిన 5గురు జూనియరు అసిస్టెంట్లయొక్క విద్యార్హతలును సర్వీసు నిబంధన 5(సి) (1) ప్రకారము సడలింపచేయవలసినదిగా నగరాభివృద్ధి సంస్థ కోరడమైనది.

527 అభ్యర్థుల ప్రతిభను దృష్టిలోకి తీసుకొని వారి విద్యార్హతల సడలింపు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

[signature] 3/6